పత్రికాప్రకటన                                                                                    కాకినాడ, 25.2.2019

తూర్పు-పశ్చిమ గోదావరి పట్టభద్రుల శాసన మండలి నియోజక వర్గానికి భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేశామని, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలియజేశారు.

సోమవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి తూర్పు-పశ్చిమ గోదావరి పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ జారీ, పోలింగ్, కౌంటింగ్‌ల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాశన మండలి తూర్పు-పశ్చిమ గోదావరి పట్టభద్రుల నియోజక వర్గ సభ్యులు కలిదిండి రవి కిరణ్ వర్మ పదవీ కాలం మార్చి 29వ తేదీతో ముగుస్తున్నందున ఈ నియోజక వర్గ ఎన్నికల నిర్వహణకు భారత ఎన్నికల కమీషన్ ఆదివారం రాత్రి షెడ్యూల్ ప్రకటిస్తూ పత్రికా ప్రకటన జారీ చేసిందన్నారు. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 25వ తేదీ సోమవారం ఈ ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేసామని ఆయన తెలిపారు. 25వ తేదీ నుండి ఆఖరు తేదీ మార్చి 5 వరకూ పనిదినాలలో ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 3 గం.ల వరకూ అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మార్చి 6వ తేదీన నామినేషన్ల పరిశీలన నిర్వహిస్తామని, అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఆఖరు తేదీ మార్చి 8 అని తెలియజేశారు. ఈ ఎన్నికల పోలింగ్ మార్చి 22వ తేదీన ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకూ జరుగుతుందని, మార్చి 26వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహిస్తామన్నారు. మార్చి 28 వ తేదీతో మొత్తం ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలియజేశారు.

ఈ నెల 20వ తేదీన ప్రచురించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం తూర్పు-పశ్చిమ గోదావరి పట్టభద్రుల శాసన మండలి నియోజక వర్గంలో తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 1,70,913 మంది, పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో 1,19,867 మంది వెరసి మొత్తం 2,90,780 మంది ఓటర్లు ఉన్నారని తెలియజేశారు. ఇందులో 1,77,649 మంది పురుషులు, 1,13,103 మంది స్త్రీలు, 28 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. జాబితా నిరంతర అప్‌డేషన్ క్రింద ఈ నెల 23వ తేదీ వరకూ అందిన ఫారమ్-18 ధరఖాస్తులను కూడా పరిశీలన జరిపి అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు.

ఈ ఎన్నిక నిర్వహణకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగాను, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల జిల్లా రెవెన్యూ అధికారులు యం.వి.గోవిందరాజులు, ఎన్.సత్యన్నారాయణలు సహాయ రిటర్నింగ్ అధికారులుగాను వ్యవహరిస్తారని తెలిపారు. అభ్యర్థులు నామినేషన్లు రిటర్నింగ్ అధికారి వద్ద గాని, డిజిగ్నేటెడ్ ఏఆర్ఓ, తూగో జిల్లా డిఆర్ఓ వద్ద గానీ దాఖలు చేయాలని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసేపుడు అభ్యర్థితో పాటు 4గురుకు మించి వ్యక్తులను అనుమతించడం జరగదన్నారు.

ఎన్నికల కమీషన్ ప్రకటన వెలువడిన 24వ తేదీ సాయంత్రం 7 గం.ల నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోకి వచ్చిందని, నియమావళిని ఖచ్చితంగా అమలు చేసేందుకు యంపిడిఓలు, పోలీస్ అధికారులతో యంసిసి బృందాలను తూర్పు గోదావరి జిల్లాలో 74, పశ్చిమ గోదావరి జిల్లాలో 48 ఏర్పాటు చేశామన్నారు. నియోజక వర్గాన్ని తూర్పు గోదావరి జిల్లాలో 33 జోన్‌లు, 33 రూట్‌లు గాను, పశ్చిమ గోదావరి జిల్లాలో 12 జోన్‌లు, 17 రూట్లుగాను విభజించడం జరిగిందన్నారు. అలాగే పోలింగ్ ప్రక్రియ తూర్పు గోదావరి జిల్లాలో 166, పశ్చిమ గోదావరి జిల్లాలో 133 వెరసి 299 పోలింగ్ కేంద్రాలలో జరుగుతుందన్నారు. పోలింగ్ బ్యాలెట్ బాక్స్ విధానంలోనే జరుగుతుందని, స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రాలను కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో